## అభివృద్ధిని చూసి ఓటు వేయండి

- రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి



తాటికుంటలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

మల్దకల్, అక్టోబర్ 30 : రాష్ట్రంలో జరిగిన అభివృద్ధిని చూసి బీఆర్ఎస్‌కు పట్టం కట్టాలని రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని తాటికుంటలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలతో మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో ఎన్నో సంక్షేమ పథకాలతోపాటు అభివృద్ధి పనులు వేగంగా పూర్తి చేసుకున్నామన్నారు. దేశంలోనే రాష్ట్రం అన్ని రంగాల్లో ముందున్నదన్నారు. బీఆర్ఎస్ గద్వాల నియోజకవర్గ అభ్యర్థి బండ్ల కృష్ణమోహన్‌రెడ్డిని మరోసారి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. గ్రామాల్లోకి వచ్చే ఇతర పార్టీల నాయకుల మాటలు నమ్మి ఓటు వేస్తే భవిష్యత్ నాశనం అవుతుందన్నారు. కార్యక్రమంలో రామచంద్రారెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, తిరుమల్‌గౌడ్, తిమ్మప్ప, కర్రెన్న, వార్డుమెంబర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కబడ్డీ పోటీల్లో ఎంఏఎల్‌డీ కళాశాల విద్యార్థుల ప్రతిభ

గద్వాల టౌన్, అక్టోబర్ 30 : సౌత్‌జోన్ అంతర్రాష్ట్ర విశ్వవిద్యాలయ, ఆలిండియా టోర్నమెంట్‌లో భాగంగా పాలమూరు యూనివర్సిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కబడ్డీ పోటీల్లో పురుషుల విభాగంలో గోవర్ధన్, తేజవాత్ శ్రీనాథ్, మహిళల విభాగంలో లక్ష్మి అత్యుత్తమ ప్రతిభ కనబర్చారు. నవంబర్ 8, 9, 10తేదీల్లో కాకినాడ జేఎన్టీయూ ఆధ్వర్యంలో నిర్వహించే టోర్నమెంట్‌లో పాలమూరు తరపున వీరు ఆడనున్నారు. ఇందుకు గానూ సోమవారం కళాశాలలో విద్యార్థులను ప్రిన్సిపాల్ షేక్ కలందర్ బాషా, వైస్ ప్రిన్సిపాల్ శ్రీపతినాయుడు, అధ్యాపకులు సత్కరించారు. అంతర్రాష్ట్ర స్థాయి పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చి కళాశాలకు మంచి పేరు తేవాలని ప్రిన్సిపాల్ ఆకాంక్షించారు.

## ఓటుహక్కు అవగాహనపై ర్యాలీ

మల్దకల్, అక్టోబర్ 30 : ఓటుహక్కును ప్రతిఒక్కరూ స్వేచ్ఛగా వినియోగించుకోవాలని సీఐ నాగేశ్వర్‌రావు అన్నారు. సోమవారం బిజ్వారం గ్రామంలో సీఐ శ్రీనివాసులు, ఎస్సై కళ్యాణరావు ఆధ్వర్యంలో కేంద్ర బలగాలతో కలిసి బిజ్వారం, అమరవాయి, ఉల్గెపల్లిలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ గ్రామాల్లో అలజడులు జరగకుండ సీఆర్పీఎఫ్ టీం రక్షణగా ఉంటుందన్నారు. మండలంలోని సమస్యాత్మక గ్రామాలను గుర్తించామని, అన్ని గ్రామాల్లో ఓటు వేసే ప్రతి పౌరుడికి భద్రత కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామాలకు చెందిన పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## 'క్షయ' కేసులు గుర్తించాలి

- డిప్యూటీ డీఎంహెచ్‌వో సిద్దప్ప



మల్దకల్ పీహెచ్‌సీలో ఏఎన్ఎంలతో మాట్లాడుతున్న డిప్యూటీ డీఎంహెచ్‌వో

మల్దకల్, అక్టోబర్ 30 : మండలంలో క్షయ వ్యాధిగ్రస్తులను గుర్తించి, ప్రతి నెలా ఇచ్చిన టార్గెట్‌ను తప్పనిసరిగా పూర్తి చేయాలని డిప్యూటీ డీఎంహెచ్‌వో సిద్దప్ప అన్నారు. సోమవారం మండలకేంద్రంలోని పీహెచ్‌సీలో వైద్యాధికారిణి స్వరూపరాణి ఆధ్వర్యంలో నిర్వహించిన నెల వారీ సమీక్షలో సిద్దప్ప పాల్గొని మాట్లాడారు. మండలంలోని అన్ని సబ్‌సెంటర్ల పనితీరు, ప్రతి నెలా చేస్తున్న ప్రసవాలపై ఆరా తీశారు. క్షయవ్యాదిగ్రస్తుల విషయంలో టార్గెట్‌ను రీచ్ కావడంలేదన్నారు. ఏఎన్ఎంలు సక్రమంగా విధులు నిర్వర్తించాలన్నారు. గర్భిణులను ప్రతి నెలా మెడికల్ చెకప్ కోసం ఆశ కార్యకర్తలు ప్రభుత్వ దవాఖానలో చూయించాలన్నారు. కాన్పులు కూడా సర్కారు దవాఖానల్లోనే చేయించాలన్నారు. కొన్ని గ్రామాల ఆశ కార్యకర్తలు గర్భిణులను కాన్పు కోసం ప్రైవేట్ దవాఖాలకు తీసుకెళ్తున్నట్లు ఆరోపణలున్నాయని, నిరూపణ అయితే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్ర్యమంలో డీపీహెచ్ఎన్ వరలక్ష్మి, సీహెచ్‌వో వెంకటస్వామి, హెచ్ఎస్ శ్రీధర్, సబ్‌సెంటర్ల ఏఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఎత్తుగడలను తిప్పికొట్టాలి

- బీఆర్ఎస్ హయాంలోనే అభివృద్ధి
- ఓట్లు అడిగే హక్కు బీఆర్ఎస్‌కే ఉంది
- సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలి
- ఎమ్మెల్యే బండ్ల తనయుడు సాయిసాకేత్‌రెడ్డి

గట్టు, అక్టోబర్ 30 : ఓట్ల కోసం ట్రిక్కులు చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి తనయుడు సాయిసాకేత్‌రెడ్డి పేర్కొన్నారు. తన తండ్రి హయాంలోనే గద్వాల నియోజకవర్గం అభివృద్ధి చెందిందని ఆయన స్పష్టంచేశారు. 'ఇంటింటికీ కృష్ణన్న' పేరిట మండలంలోని తప్పెట్లమొర్సులో సోమవారం ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, నాయకులు సాకేత్‌రెడ్డిని ఘనంగా సన్మానించారు. స్థానిక ఆంజనేయస్వామి ఆలయంలో పూజలు చేసిన అనంతరం మాట్లాడారు. దేశంలో ఏ ప్రభుత్వం చేయని సంక్షేమాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిందన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తే పార్టీకి ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. సంక్షేమం అందని గడపంటూ లేదనే విషయాన్ని విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అందిన వ్యక్తిగత లబ్ధిని కూడా విడమర్చి చెప్పాలన్నారు. ఇన్నాళ్లూ ముఖం చూపని కాంగ్రెసోళ్లు ఓట్ల కోసం మాత్రమే ప్రజల వద్దకు వస్తున్నారనే విషయాన్ని ప్రజలకు తెలియజేయాలన్నారు. హస్తం పార్టీ ఎత్తుగడలను ఎప్పటికప్పుడు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్ కృష్ణయ్యగౌడ్, ఎంపీటీసీ పారిజాతమ్మ,గ్రంథాలయాల సంస్థ జిల్లా చైర్మన్ జంబు రామన్‌గౌడ్, ఎంపీపీ విజయ్‌కుమార్, ఉపసర్పంచ్ దేవమ్మ, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు నాగర్‌దొడ్డి వెంకట్రాములు, నాయకులు అంగడి బస్వరాజు, గద్వాల తిమ్మప్ప, విజయ్, అశోక్‌కుమార్ పాల్గొన్నారు.



వృద్ధురాలితో మాట్లాడుతున్న బండ్ల సాకేత్‌రెడ్డి

# మహిళా ఓటర్లే అధికం



ఇందువాసిలో ఫాం-6 దరఖాస్తుకు సంబంధించి వివరాలు సేకరిస్తున్న తాసీల్దార్ ధనుంజయ

- 22,477మంది పురుష ఓటర్లు
- 22,852మంది మహిళా ఓటర్లు
- మండలంలో 55 పోలింగ్ కేంద్రాలు

గట్టు, అక్టోబర్ 30 : శాసనసభ ఎన్నికలకు సంబంధించి ఇటీవల విడుదల చేసిన జాబితా ప్రకారం గట్టు మండలంలో 45,330మంది ఓటర్లు ఉన్నారు. ఇందులో 22,477మంది పురుష ఓటర్లు ఉండగా, 22,852మంది మహిళా ఓటర్లు, ఒకరు థర్డ్ జెండర్ ఉన్నారు. పురుషుల కన్నా మహిళా ఓటర్లు 375 మంది అధికంగా ఉన్నారు. గ్రామ పంచాయతీల వారీగా చూస్తే ఎక్కువగా గట్టులో 4,481మంది ఉండగా, తక్కువగా తారాపురంలో 436మంది ఉన్నారు. మండలం మొత్తం 55 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయగా గట్టులోనే ఎక్కువగా 6 పోలింగ్ కేంద్రాలున్నాయి. గతంలో కొన్ని ఊళ్ల ఓటర్లు ఇతర గ్రామాలకు వెళ్లి ఓటుహక్కును వినియోగించుకునేవారు. ఆ ఇబ్బందులను అధికారులు తొలగించి ఎక్కడికక్కడ పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. కాగా ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు పోలీస్‌శాఖ ఉమ్మడి గట్టు మండలంలోని బలిగేర, నం దిన్నె చెక్‌పోస్ట్‌ల వద్ద పటిష్ట నిఘా ఏర్పాటు చేశారు. సమస్యాత్మక గ్రామాలు, పోలింగ్ స్టేషన్లను గుర్తించి వాటిపై దృష్టి పెట్టనున్నారు.

## కల్లు పంపిణీ చేసిన వారిపై కేసులు నమోదు

గద్వాల అర్బన్, అక్టోబర్ 31 : ఎన్నికల సందర్భంగా ఓటర్లకు కల్లు పంపిణీ చేస్తూ ప్రలోభాలకు గురి చేస్తున్న వ్యక్తులపై కేసు నమోదు చేస్తున్నట్లు రూరల్ ఎస్సై ఆనంద్ సోమవారం ప్రకటనలో పేర్కొన్నారు. వారి వివరాల ప్రకారం.. గద్వాల మండలం మదనపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు హరీశ్, వెంకటేశ్, సంజీవులు, ఆంజనేయులు, నాగిరెడ్డి ఈనెల 27న గ్రామంలోని ఓటర్లకు కల్లు పంపిణీ చేస్తూ ప్రలోభాలకు గురి చేస్తున్నారు. ఈ విషయం సామజిక మధ్యమాల్లో రావడంతో రూరల్ పోలీసులు గ్రామానికి చేరుకొని కల్లు పంపిణీ చేస్తున్న వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఎన్నికల నేపథ్యంలో ఓటర్లను ప్రలోభాలకు గురి చేసే ప్రయత్నాలు చేస్తే సదరు వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై ఆనంద్ హెచ్చరించారు.

## నేడు ఎమ్మెల్యే బండ్ల పర్యటన

మల్దకల్, అక్టోబర్ 30 : ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి మండలంలో పర్యటించనున్నట్లు ఎంపీపీ రాజారెడ్డి తెలిపారు. పావనంపల్లి, పెద్దపల్లి, కుర్తిరావులచెర్వు, విఠలాపురం, నాగర్‌దొడ్డి, మల్లెందొడ్డి, ఎల్కూర్, పాల్వాయి గ్రామాల్లో ప్రచారం కొనసాగుతుందన్నారు. మండలంలోని బీఆర్ఎస్ పార్టీ సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యకర్తలు, నాయకులు, పర్యటనను విజయవంతం చేయాలని కోరారు.

# అమరుల త్యాగఫలితం అమోఘం



ర్యాలీలో పాల్గొన్న కేంద్ర బలగాలు

**గద్వాల సీఐ శ్రీనివాస్**

గద్వాల అర్బన్, అక్టోబర్ 30 : దేశం, రాష్ట్రంలో పోలీసుల సేవలు అమోఘమని గద్వాల సీఐ శ్రీనివాస్ పేర్కొన్నారు. పోలీ స్ సంస్మరణ దినోత్సవం సందర్భంగా సోమవారం ధరూర్‌తోపాటు మన్నాపురం, నర్సన్‌దొడ్డి, చింతరేవుల గ్రామాల్లో కేంద్ర బలగాలతోపాటు జిల్లా పోలీస్ సిబ్బందితో కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ప్రజా సంక్షేమానికి నిరంతరం పాటుపడేది పోలీస్ శాఖనే అని గుర్తు చేశారు. కార్యక్రమంలో ధరూర్ ఎస్సై శివానంద గౌడ్, సిబ్బంది పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**PLOT FOR SALE**

★ ధమాకా తగ్గింపు ప్రతి ప్లాట్‌పై ' 1 ' లక్ష రూపాయలు మరియు 5 గ్రాముల బంగారం ఉచిత బహుమతి. ఇట్టి అవకాశం ఈ నవరాత్రులు మొదలు దీపావళి వరకు మాత్రమే. కొత్త కలెక్టరేట్ దగ్గర, అమిస్తాపూర్, మహబూబ్‌నగర్. త్వరపడండి.
Cont. 7799955358, 7799955357
NT-MBNR

**WANTED**

★ రామకృష్ణ గ్రూప్ (TS & AP No. 1) Hyd., VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు (M/F) కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు కమీషన్: 5,000/-. Ph: 9281452833, 6281208600.
NT-320535

**PLOT FOR SALE**

★ కల్వకుర్తి నుండి జెడ్చర్ల హైవే ఫేసింగ్ ఉరుకొండ మండల్ గేట్ దగ్గర DTCP లేఅవుట్‌లో అన్ని డెవలప్‌మెంట్‌లతో ప్లాట్లు కలవు. Ph: 9603444402, 9966087871.
NT-310400

**ప్రకటన**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/- Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794